
# నిరుద్యోగి... ప్రశ్న?



* రచన: శ్రీ పి. వి. డి. ఎస్. మూర్తి. *

(గతసంచిక తరువాయి)

ఆ రోజు కూడా దాము దినచర్య మామూలుగానే ప్రారంభమయ్యింది. కానీ, అనేక పూటలు తిండి లేకపోవటంతో ఎక్కువగా తిరగలేక, అన్ని గ్రంథాలయాలూ పోలేక బయలుదేరిన గంటకే ఇంటి ముఖం పట్టాడు. దారిలో ఒక సినిమాహాలు ఎదురైంది. అక్కడ జనం కిట, కిట లాడుతున్నారు. రోడ్డు మీద ఇంచుమించుగా ట్రాఫిక్ అంతా బంద్ అయిపోయింది. "కొత్త సినిమాలా ఉంది" అనుకున్నాడు.

ఇంతలోనే ఒక పోలీసు ఎవరో ఒక కుర్రాడిని మెడ పట్టుకొని ఈడ్చుకుంటూ పోతున్నాడు. ఇంకా అక్కడక్కడ ఆ హాలులో కొంతమంది పోలీసులు ఉన్నారు. ఆ దృశ్యాన్ని చూస్తున్నంతలో మరో కుర్రాడెవరో తన ప్రక్కకే తనను రాసుకుంటూ పరిగెత్తుకుంటూ వచ్చినట్లుగా వచ్చి జేబులోని కొన్ని కాగితపు ముక్కలను ప్రక్కనే ఉన్న అశోక చెట్టు మొదలు వద్ద పడేసి వచ్చినంత వేగంగా ముందుకు దూసుకు పోయాడు. అంతలోనే ఒక పోలీసు కూడా అటుగా రావటం చూశాడు దాము. పోలీసు తన ముందు నుండి దాటిపోయాక ఆ చెట్టు మొదలు వద్ద ఉన్న కాగితాలు ఏమిటో తెలుసుకోవాలని తీసి చూసాడు దాము.

అవి సినిమా టిక్కెట్లు, ఆలోచించాడు దాము కొంతసేపు తరువాత తీసి వాటన్నిటినీ చాటుగా ఎవరూ చూడకుండా తన జేబులో వేసుకున్నాడు. అప్పటికే సినిమా మొదలు పెట్టటంతో వాచ్ మెన్ వచ్చి టైము అయిపోయిందంటూ టిక్కెట్టు లేని వారందరినీ పైకి పంపించేస్తున్నాడు. పరిస్థితిని చూసి దాము కూడా పైకి వచ్చేసాడు.

ఇంటికి చేరుకున్నాడు దాము. బట్టలు విప్పి లుంగీ కట్టాడు. చాప మీద నడుము వాల్చి తను తీసుకు వచ్చిన టిక్కెట్లను మళ్ళీ విప్పి చూసాడు. ఇంచుమించుగా ఒక డజను ఉన్నాయి అవి. అందులో రెండో, మూడో ఆ రోజు ఉదయం ఆటవి. మిగతావి మాత్రం ఆరోజు మధ్యాహ్నం ఆటవి. దాము ఆలోచనలో పడ్డాడు.

"ప్రస్తుతం తనను దహించి వస్తున్న ఆకలిని తీర్చుకోవాలంటే వాటిని బ్లాకులో అమ్మితే తనకు వారం, పదిరోజుల వరకూ పెద్దగా ఆకలి బాధ ఉండదు. కానీ, బ్లాకులో అమ్మటం నేరం.

అలా అనుకుంటే తన ఆకలి బాధ తీరేదెట్లా? ఉన్న టిక్కెట్లను అసలు రేట్లకే అమ్మేస్తే? అమ్మెయ్యవచ్చు. అలా చేస్తే మూడు, నాలుగు రోజుల ఆకలి ఖర్చులకే సరిపోతుంది. ఆ వచ్చే సొమ్ము అదే బ్లాకులో అమ్మితే వారం, పదిరోజులు ఆకలి గురించి ఆలోచించే పనే ఉండదు తనకు. కానీ, బ్లాకులో అమ్మటం నేరం కాదా? అలా ఆలోచిస్తే ఆ టిక్కెట్లను అక్కడ నుండి తీసుకు వచ్చింది చాలక వాటిని అమ్మాలనుకోవటం మరీ తప్పు కానీ, ఇలా తలిస్తే తన ఆకలి ఎలా తీరుతుంది? ఒక ప్రక్క మెలికలు తిరిగి పోతున్న ప్రేగుల బాధను భరించలేక, ఆ బాధలో 'సరే' ఏదో రకంగా అమ్మవచ్చు. అప్పటి పరిస్థితిని బట్టి అనుకున్నాడు అప్పటికి కానీ, అలా అనుకున్నంతలోనే మరో అనుమానం తనకు.

అలా తను అమ్మేటప్పుడు ఇంతకు ముందు ఎవరినో పట్టుకున్నట్టుగానే తననూ పోలీసులు పట్టుకుంటే? పట్టుకుంటే చేసేదేముంది? కాకపోతే పరువు పోతుంది. పరువు కోసం ఆలోచిస్తే ఆకలి బాధ ఎలా తీరుతుంది. అయినా ఇప్పుడే బయట ప్రపంచంలో ఉండి తను సాధించినదీ సాధిస్తున్నదీ ఏముంది? ఖర్మకాలి పట్టుబడితే ఉండేది అక్కడే ఉంటాను. రోజులు బాగుండి

ఏ ఆటంకమూ కలగకపోతే చేతినిండా సొమ్ము సంపాదించుకోవచ్చు"

ఇలా ఆలోచనలతో కొట్టు, మిట్టాడుతూనే సినిమా సమయానికి హాలుకు బయలుదేరాడు.

అసలే ఇటువంటి వ్యవహారాలు చూచాయగా కూడా ఏమీ తెలియక పోవటంవలన మొదటి టిక్కెట్టు అమ్ముతుండగానే పోలీసుల చేత చిక్కుకున్నాడు.

అంతకు ముందు తను ఎంత మొండిగా ఆలోచించుకున్నా ఆ క్షణమాత్రం కెంబడి నీళ్ళు జల జలా రాలాయి దాముకు. ఆశపడి, తీరుతుందనుకున్న ఆకలి తీరలేదు సరికదా, మనిషిగా ఈ సమాజంలో తనకంటూ మిగిలి ఉన్న దనుకున్న కాస్త పరువూ కూడా ఆ నాటితో పోయింది. కంటినీటి చారికలు ఆరకుండానే తనను తీసుకువెళ్ళి లాకప్‌లో వేసారు. మరుచటి రోజు కోర్టుకు విచారణకు తీసుకువెళ్ళారు.

• • •

కోర్టులో విచారణ ప్రారంభమయింది. దాముపై ఉన్న కేసు విచారణ పూర్తి అయింది. దాముకు వారం రోజులు కారాగార శిక్ష విధించారు. ఫలితంగా దాము జైలుకు వెళ్ళాడు. మనసంతా నిండుకొని ఉన్న బాధను మరచిపోవటానికి ఆ జైలు వాతావరణాన్ని జైలులోని తన సహచరుల చర్యలను పూర్తిగా గమనించసాగాడు. వేళకు ఆహారం పెట్టేవారు.

ఏ చీకూ, చింతా లేదు. ఈ జీవితమే బాగుందేమో! అనిపిస్తుంది దాముకు.


జైలులో ఉండగా పరదేశి అనే ఖైదీతో తనకు పరిచయమయింది. ఇద్దరి జీవితగాథలూ ఒకరి కొకరు చెప్పుకొని బాగా చేరువయ్యారు. పరదేశి ఆ ఖైదీ లోగడ తన జీవితంలో ఎన్నోనేరాలు, దొంగతనాలు, హత్యలు చేసాడు. జైలుకు రావటం అతనికి మామూలు అయిపోయింది.

పరదేశి దాము పరిస్థితికి జాలిపడి జీవితంపై ఏహ్య భావంతో మాట్లాడే తన్ను చూసైనా ఈ సంఘంలో బ్రతకటం ఎలాగో నేర్పుతా అన్నాడు. తనకు తిండికీ,

**SKM/SKP MULTISTAGE CENTRIPETAL PUMPS**

**For Domestic & Industrial purposes**

SIZES BUILT: 3/4" x 3/4", 1" x 1", 1 1/2" x 1 1/2", 2" x 2"



Grams: FRACTIONAL Phone: 24909

**SREE KRISHNA FOUNDRY**

PAPPANAICKENPALAYAM, AVANASHI ROAD, COIMBATORE-641037

బట్టలూ, విలాసాలకూ దేనికీ లోటు లేదు. కాక పోతే వాంతపడిగా ఈ సంఘంచేత ముద్రించబడ్డాడు. మంచిగా ఉండి మాత్రం ఈ సమాజంలోని సంఘజీవులంతా ఏం సుఖపడుతున్నారు? ఎంత సుఖ పడుతున్నారు? ఇలా ఎంతో సేపు వీలు చిక్కినప్పుడల్లా పరదేశి మాటలు వొర్లింపోయేవి.

దాము వాటిని పెద్దగా పట్టించుకోక పోయినా వినేవాడు. దాము వారం రోజులు జైలులో ఏ బాదర బందీ లేకుండా గడిపేసాడు. ఉన్నన్నాళ్ళు అక్కడ వారందరితోనూ చనువుగా మెలిగాడు. అందరినీ ఆకట్టుకున్నాడు. ఆ ఉన్న తక్కువ కాలంలోనే ఆ వాతావరణానికి ఎంతో ఆప్తుడూ సన్నిహితుడూ అయ్యాడు. చివరికి తాను విడుదల కావలసిన రోజు వచ్చింది. అధికారం ఆ దేశంతో ఆ జైలు గోడల నుండి మళ్ళీ బయటి ప్రపంచంలోనికి వచ్చాడు.


♦ ♦ ♦

చాలా సేపు ఊరంతా తిరిగాడు. జేబులో ఉన్న చిల్లరతో ఆ పూట కడుపు నింపుకున్నాడు. ఇంటికి పోయి మధ్యాహ్నం ఆద మరచి నిద్రపోయాడు.

సాయంత్ర మయింది నిద్రలేచి మళ్ళీ ఊరు మీద పడ్డాడు. కాళ్ళు పీకేవరకూ తిరిగాడు. కడుపులో మళ్ళీ ఆకలి దెయ్యం తాండవం చేయటం మొదలు పెట్టింది. ఆ రోజు ఎందుచేతనో మరీ విపరీతంగా ఆకలి వేయ సాగింది. వారం రోజులు ఏ బాదరా బందీ లేకుండా వేళ పట్టున తినటం వలన ఒక్కసారిగా మళ్ళీ పస్తు ఉండవలసి వస్తున్నందు కేమో ఈ సారి ఇంత విపరీతంగా ఆకలి వేస్తుంది అనుకున్నాడు తనలో తనే.

మరుచటి రోజు తిరిగి తన జీవిత విధానం యథా ప్రకారంగానే సాగింది. గోల చేస్తున్న ప్రేగులకు అన్ని వేళలా కూజాలోని నీరే సమాధానం చెప్తుంది. అలా రెండు రోజులు గడిచాయి. ఆకలి బాధను తట్టుకోలేక పోతున్నాడు తను.

జీవితం మీద మళ్ళీ విరక్తి పుడుతోంది. అంతలోనే పరదేశి జైలులో తనతో చెప్పిన మాటలన్నీ పూసగుచ్చి నట్టు జ్ఞాపకాని కొచ్చాయి. ఒక్క క్షణం ఆలోచించి పడుకున్న, వాడల్లా గభాల్న లేచి తన జేబులో ఉన్న కాగితాలు తీసి వాటిలో పరదేశి తన కిచ్చిన అడ్రసు

C.K.C
ELEPHANT BRAND



Carnataka Knitting Co.
TIRUPUR - 638 602.
★
Sales depot:
No. 4-6-213, PAN BAZAAR,
SECUNDERABAD - 500 003.

కాగితాన్ని చూసాడు. బట్టలు వేసుకొని ఆ అడ్రసుకు బయలుదేరాడు.

• • •

తిరిగి తిరిగి చివరకు పరదేశిని కలుసుకున్నాడు దాము. తన పరిస్థితి అంతా అతనికి వివరించాడు ఇక తను కూడా పరదేశి మార్గాన్నే అనుసరించటానికి నిశ్చయించుకున్నట్టు చెప్పాడు. పరదేశి అంతా విని మిత్రుణ్ణి సాదరంగా ఆహ్వానించాడు. ముందు దామును ఆకలి తీర్చుకొని సేద తీర్చుకోమన్నాడు. మరునాటి నుండి దాము జీవితమే మారిపోయింది. ఎప్పుడూ ఏదో ఒక పని. చేతినిండా డబ్బు, కడుపునిండా కోరుకున్న తిండి, కోరుకున్నప్పుడు కంటికి కావలసినంత నిద్ర, విలాసాలు, వినోదాలు, కార్లు, షికార్లు రాజాలా గడచిపోతుంది జీవితం.

కాకపోతే దాములో ఇప్పుడు మానవత్వం చాలా వరకూ నశించిపోయింది. రోజు, రోజుకూ, క్షణ, క్షణానికీ అది ఇంకా, ఇంకా నశించి పోవటం మొదలు




పెట్టింది. ఈ భ్రమణంలో దాము ఎన్నో నేరాలు చేసాడు, చేస్తున్నాడు. ఇక ముందు కూడా చేస్తాడు. జేబులు కొట్టటం వంటి చిల్లర పనుల నుండి బ్యాంకులు కొట్టే ఘరానా దొంగ తనాన స్థాయికి ఎదిగాడు తను. కల్లు మొదలుకొని కైపెక్కించే హైక్లాస్ విదేశీ విస్కీల స్థాయికి చేరుకున్నాడు తను.

ఇప్పుడు దాముకు బాల్ రూమ్ డాన్సులయినా, బ్లాక్ మెయిలింగ్ అయినా ఒక్కటే. ఆఖరికి రాత్రీ, పగలూ తేడా కూడా తెలియనంతగా మారిపోయాడు: సంఘంలో ఈ నాడు తను ఒక ఘరానా పెద్ద మనిషి. తెరచాటున కొమ్ములు తిరిగిన గజదొంగ.

పెద్ద పెద్ద దేశద్రోహ స్మగ్లింగ్ గ్యాంగ్‌ల నాయకులకు నాయకుడు. నక్సలైట్లను కూడా మించి పోయిన స్థితిలో ఉన్నాడిప్పుడు తను. ఈ రోజు సమాజంలో తన పేరు చెబితేనే భయంతోనో, భక్తితోనో అందరికీ హడల్. పుట్టబోయే పసిపాప నుండి చావబోయే ముసలి వాడి వరకూ తన పేరు చెబితే పుట్టిన వాడు బ్రతకడు చచ్చేవాడు చావడు, పుట్టబోయే వాడు పుట్టడు. అంతగా ఎదిగాడు దాము.

కానీ, దాము చేయనిదీ చేయకూడదనుకున్నదీ ఒక్కటే అదే హత్య. ఈ నాడు తను ఎందుకిలా ఎంతగా మారి పోయినా ఇరవై సంవత్సరాలు తండ్రి చాటున తను బ్రతికిన బ్రతుకులోని కమ్మదనమే నేమో తనను ఇంకా ఆ పాటి అంతులో ఉంచగలిగింది. అలాగే ఎందరో స్త్రీలతో సాంగత్యం ఉన్నాకూడా భారతదేశంలో అతి పవిత్రమైన భారత నారీశీలాన్ని అమానుషంగా, బలాత్కారంగా తానెప్పుడూ అపహరించలేదు

అపహరించ దలచుకోలేదు. చివరకు పసిపిల్లలను తీసుకుపోయి బ్లాక్ మెయిల్ చేయుటం వలన అనుకున్న ఫలితం రానప్పుడుకూడా హత్యలు చేయలేదు. అదే విధంగా కళ్ళు చెదరగొట్టే అందాలతో మిల, మిల్లాడుతున్న పడుచు పిల్లల్ని దాచి బ్లాక్ మెయిలింగ్ కేసులు నడిపినప్పుడు కూడా తన నియమానికి ఏనాడు భంగం వాటిల్లకుండా చూసుకున్నాడు. అదే తన జీవిత పరమావధి అనుకున్నాడు. ఆ నియమమే ఆ పదలమయమైన తన బ్రతుకులో ఎల్లప్పుడూ తనను అపాయాల బారి నుండి రక్షిస్తుందని కొంతవరకూ నమ్మేవాడు. ఇలా అర్థం లేక

పోయినా, ఆనందంగా సాగిపోతుంది తన జీవితం.

తను అనుభవించిన బాధలు ఎప్పుడైనా గుర్తుకు వస్తే వాటిపై కసి తీర్చుకుంటున్నట్లుగా ఒక వికృతమైన నవ్వు నవ్వుకొని, గుండెనిండా చేదును నింపుకొనేవాడు. ఆ మత్తులోనే ఆదమరచి నిద్రపోయేవాడు. అటువంటి పరిస్థితిలో కూడా తను మనిషిగా ఏర్పరచుకున్న నియమాలు రెంటినీ మాత్రం ఏనాడూ మరచిపోవటంగానీ, కాలుజారి ప్రవర్తించటంకానీ చేయలేదు దాము. అంత కన్నా చావే మేలని తలచేవాడు.

* * *

రోజులు సాగిపోతున్నాయి. ఒకనాడు తను ఏనాడూ కలలో కూడా ఊహించని సంఘటన ఎదురయ్యింది దాముకు. అది దయానందం అనబడే స్మగ్లర్‌ను హత్య చేయవలసి రావటం. ఆ పని చేయటం తనకు ససేమిరా ఇష్టంలేకున్నా చేయక తప్పదు. ఇటువంటి ముఠాలతో చేతులు కలిపే వరకే ఏ ఒక్కరికైనా తమ ఇష్టంగానీ, ఒకసారి తల దూర్చిన తరువాత ఇక ఆ ముఠా ఇష్ట ప్రకారమే ఎవరైనా సరే నడుచుకోవలసి వస్తుంది. కొమ్ములు మనుషులలాంటి వారైనా అంతే! అటువంటి పరిస్థితే ఇప్పుడు దాముకు ఎదురయ్యింది. బుర్ర బద్దలు కొట్టుకొని ఆలోచించ సాగాడు. మస్తిష్కం వేడెక్కి పోవటంతో బాటిల్ ఓపెన్ చేసాడు. పెగ్గు మీద పెగ్గు పట్టిస్తున్నాడు.

హత్యగావింప బడవలసిన దయానందం సంఘంలో పేరు మోసిన ఘరానా పెద్ద మనిషి. అందువలన హత్య చేయాలనుకున్నా, ఈ కారణం వలన కావలసిన కార్యం కష్టతరమే. ఒక ప్రక్కన తన వర్గం వారి వద్ద నుండి ఒత్తిడి విపరీత మవుతుంది.

ఇలా ఆలోచనలు ఎంతకూ తెగటంలేదు. విస్కీ ఇంకా దాము గుండెలను ఆవరించు కుంటునే ఉంది. చివరకు రాత్రి ఏడు గంటలవుతుండగా వాలు కుర్చీలో నుండి లేచివెళ్ళి కారు స్టార్టు చేసాడు. లిప్త కాలంలో దయానందం ఇంటి ముందు వాలాడు. పనివాడి ద్వారా దయానందం మేడపై అతని పెర్సనల్ రూమ్‌లో ఉన్నట్టు తెలుసుకున్నాడు. మేడపైకి వెళ్ళాడు.

కొన్ని నిముషాలు దొర్లి పోయాక క్రిందకు దిగివచ్చి కారును మళ్ళీ స్టార్టు చేసాడు. ఇంటి ఆవరణ దాటు తుండగానే ఇంటికి మరో కారు రావటం గమనించాడు. అందులో ఎవరో అమ్మాయి ఉంది. అయినా పట్టించు కోకుండా కారు ముందుకు పోనిచ్చాడు.

అప్పుడే వచ్చిన కారు దయానందం ఇంటిముందు ఆగింది. అందులో నుండి పదహారేళ్ళ పడుచు స్వప్న దిగింది తన అన్నగారైన దయానందంతో ఏదో మాట్లాడ వలసిన విషయం ఉండటంతో తన గదిలోనికి పోబోతూ హుషారుగా విజిల్ వేసుకుంటూ చేతిలోని తాళాల గుత్తిని ఊపుకుంటూ అన్నగారి గదిలోనికి ప్రవేశించింది. స్ప్రింగ్ డోర్ తెరచుకొని లోనికి ప్రవేశించిన స్వప్న నిశ్చేష్టురాలయింది. ఎదుట రక్తపు మడుగులో కొన ఊపిరిలో ఉన్న తన అన్నను చూసి కెవ్వుమని అరిచింది. ఆ అరుపుతో ఆఖరి ప్రయాణానికి సంసిద్ధమవుతూ చివరి మెట్టుపై ఉన్న దయానందం కొంచెం కళ్ళు తెరచి స్వప్నను చూసి రక్త పూరితమైన చేతితో తన వద్దకు రమ్మనమని సంజ్ఞ చేసాడు. బావురు మంటూ వెళ్ళి అన్నగారి తలను తన ఒడిలోనికి తీసుకుంది స్వప్న. బాధ పడుతూ పొడి, పొడిగా జరిగిన విషయమంతా చెప్పి కావలసిన వివరాలిచ్చి దాముపై పగతీర్చుకొని ఆ విధంగా తన ఆత్మకు శాంతి చేకూర్చవలసిందిగా కోరి చెల్లెలి ఒడిలో శాశ్వతంగా కన్ను మూసాడు దయానందం.

కొద్దిసేపు అన్న శవంపై పడి ఏడ్చి ఆ తరువాత అన్నగారు చెప్పిన వివరాలతో విసురుగా గది తలుపు తెరచుకొని క్రిందకు దిగివచ్చి తుపానులా కారులో చొరబడి స్టార్టు చేసింది.

• • •

వాలుకుర్చీలో కూర్చుని పెగ్ మీద పెగ్ సిప్ చేస్తున్న దాముకు మనసంతా అల్లకల్లోలంగా ఉంది. చివరకు వచ్చిన సిగరెట్‌ను ఏష్‌ట్రేలో పడేసి రుమాలు తీసి ముఖమంతా తుడుచుకొని మళ్ళీ మరొక సిగరెట్ వెలిగించి ఒక్కుదుట లేచి మేడ దిగుతున్నాడు.

లోనికి రాబోతున్న స్వప్న మేడ దిగుతున్న దామును పై నుండి చూసి ఒక క్షణం ఆలోచించి దాము కారు వెనుక తలుపు తెరచి సీటు క్రిందకు పడుకున్నట్టుగా ఒక ప్రక్కకు వాలింది. తడబడుతున్న అడుగులతో కారును చేరుకున్న దాము కారును స్టార్టు చేసాడు.

(సశేషం)